# నిస్సీ జయధ్వజము

విడి పత్రిక రూ 8/-

ఆగష్టు - 2017 | క్రైస్తవ ఆధ్యాత్మిక మాస పత్రిక | సంవత్సరపు చందా రూ. 100/-


# నడిపింపులోని ఆశీర్వాదాలు

ఈరోజు సైన్స్ చెప్తున్న సత్యమేమిటంటే మనం రాత్రులలో చూస్తున్న చంద్రుడు స్వయం ప్రకాశి కాదు. చంద్రుడు తానంతట తాను వెలుగు ఇవ్వలేడు. తానంతటతాను ప్రకాశింపలేడు. సూర్యునియొక్క కిరణాలు చంద్రునిమీద పడడం ద్వార చంద్రుడు ప్రకాశింపగలుగుతున్నాడు. సూర్యుని కిరణాలు చంద్రునిమీద పడకుంటే తానంతట తాను ప్రకాశింపలేడు. చంద్రుడు వెలుగు ఇవ్వాలంటే సూర్యునియొక్క కిరణాలు చంద్రునిమీద పడాలి. సైన్స్ కంటే ముందుగానే దేవునివాక్యంలో వ్రాయబడివుంది. దేవుని వాక్యం లేకుండా సైన్స్ లేదు. ఈరోజు కనుగొన్నవి అన్ని కూడా దేవుని వాక్యంలో ఉన్నవే, బైబిల్లో లేనివి ఏ సైంటిస్ట్ కనుగొనలేదు. ఈరోజు మనం చూసే ప్రతి వస్తువు, యంత్రమైనా అది ఏదైనా ప్రతిదానిగురించి గుండుసూది మొదలుకొని, యుద్ధం చేసే బాంబుల వరకు బైబిల్లో వ్రాయబడివున్నాయి. ఇంకా చెప్పాలంటే గోధుమగింజ అంత చిన్న చిప్  సైజ్‌లో ఒక చిప్ మార్కెట్లోకి వస్తుంది. ఇప్పటికే కొన్ని దేశాలలో దానిని వాడుతున్నారు. ఈ చిప్‌ని చిన్న ఇంజక్షన్ ద్వారా దేహములోనికి అనగా చేతికైనా, నొసటియందైనా అమర్చుతారు. మనకు సంబంధించిన డిటేల్స్ అనగా పాస్ బుక్, ఎటియం, ఆధార్, ఓటర్ ఐడి, డ్రైవింగ్ లైసెన్స్ మన గుర్తింపు పత్రాలు ఎక్కడికి తీసుకువెళ్ళ వలసిన అవసరంలేదు. ఈ చిప్‌లో నీ డాటా అంతాకూడా దానిలో నిలువ



Thank you for trying PDF Suite

చేయబడుతుంది. నీవు వెళ్లి ఏటియం ముందు నిలబడితే చాలు నీ డబ్బులు నీకు వాస్తాయి. ఇంకా ఆ చిప్ మనదగ్గరకు రాకముందే బైబిల్లో దాని గురించి వ్రాయబడి వుంది.666 ముద్ర రాకముందే బైబిల్లో వస్తుందని వ్రాయబడి వుంది. ఇప్పటికే సెల్‌ఫోన్స్ లో 666 ముద్ర వాడబడుతుంది. ఇంకా చెప్పాలంటే ఆ సంఖ్య అదృష్ట సంఖ్యగా మారింది.  కాబట్టి జరగబోయే సంగతులన్నిటిని దేవుడు ముందుగానే పరిశుద్ధ గ్రంథంలో గ్రంథస్థం చేసి పెట్టాడు. గనుక దేవుని బిడ్డలారా చంద్రుడు స్వయం ప్రకాశి కాదు. సూర్యుని కిరణాలు చంద్రునిమీద పడడం ద్వారా చంద్రుడు వెలుగు ఇస్తున్నాడు.

చంద్రుడు అనగా మన ప్రభువైన యేసుక్రీస్తు, సూర్యుడు అనగా మన తండ్రియైన దేవుడు. ఈ మాటను యేసుప్రభువు స్థిరపరుస్తూ ఈలోకానికి వచ్చినప్పుడు కొన్ని మాటలు మాట్లాడాడు.

**"మిమ్మును గూర్చి చెప్పుటకును తీర్పుతీర్చుటకును చాలా సంగతులు నాకు కలవు గాని నన్ను పంపినవాడు సత్యవంతుడు, నేను ఆయన యొద్ద వినిన సంగతులే లోకానికి బోధించుచున్నానని చెప్పెను. యోహాను.8:28**

**"ఏలయనగా నా అంతటనేనే మాటలాడలేదు. నేను ఏమనవలెనో యేమి మాటలాడవలెనో దానిని గూర్చి నన్ను పంపిన తండ్రియే నాకు ఆజ్ఞ యిచ్చియున్నాడు. (యోహాను 12:49).**

యేసుప్రభువు అంటున్నాడు నా యంతట నేనేమియు చేయలేదు ఏమి మాట్లడలేను. నన్ను పంపిన తండ్రి చెప్పినదే చేస్తానని అంటున్నాడు. యేసు ప్రభువును పంపింది తండ్రియైన దేవుడు. అంటే అర్థమేమిటి? యేసుప్రభువు తనంతట తాను ఈలోకానికి రాలేదు తండ్రి పంపిస్తే వచ్చాడు. తండ్రి కుమారున్ని ఎందుకు పంపాడంటే లోకం యొక్కపాపం తన భుజాన వేసుకొని పాపంలో చనిపోతున్న ప్రజలకు రక్షణ ఇవ్వడానికి కుమారుడైన యేసుక్రీస్తును తండ్రియైన దేవుడు ఈలోకానికి పంపించాడు.



Thank you for trying PDF Suite

రెండవది తండ్రి చెప్పినదే కుమారుడు చేస్తాడు. తన స్వంతగా ఏమిచేయడు, స్వంతగా ఏమి మాట్లాడడు. చంద్రుడు స్వయం ప్రకాశికాదు. తానంతటతాను ప్రకాశించలేదు. అలాగే యేసుప్రభువు తనంతట తాను ఏమిచేయలేడు. ఒక అద్భుతం చేయాలన్నా తండ్రి సెలవు కావాలి. ప్రజలకు దేవుని మాటలు బోధించాలన్నా తండ్రి సెలవు కావాలి. ఒక గ్రామానికి వెళ్ళాలన్నా తండ్రి సెలవు కావాలి. అందుకే అంటున్నాడు నాయంతట నేను రాలేదు, నా అంతట నేను బోధించడములేదు, నా అంతట నేను ఏకార్యాన్ని చేయలేదు. నా తండ్రి చేయమన్నదే చేస్తున్నాను.

యేసుప్రభువు తానంతట తాను చేయడానికి శక్తిలేదని కాదు. అన్నివున్నాయి. శక్తి ఉంది, బలం ఉంది, అభిషేకం వుంది అన్ని తెలిసినా తండ్రి చెప్పనిదే ఏ పనిని చేయడు. దానినే నడిపింపు అని అంటారు. యేసు ప్రభువుకు తాను స్వయంగా పని చేయగల అధికారం వుంది. కాని యేసు ప్రభువు ఈ లోకానికి వచ్చిన తరువాత తన తండ్రికి తన్నుతాను పూర్తిగా అప్పగించుకున్నాడు. తండ్రి ఏది చేయమంటే అది చేసాడు. ఏమి బోధించుమంటే అది బోధించాడు. ఎవరిని స్వస్థపరచుమంటే వారిని స్వస్థపరిచాడు. ఎక్కడికి వెళ్ళమంటే అక్కడికి వెళ్ళాడు. ఎన్ని రోజులు ఉపవాసం ఉండమంటే అన్ని రోజులు ఉపవాసం ఉన్నాడు. తండ్రి సెలవు లేకుండా ఎటువంటి కార్యాన్ని చేయలేదు. తనకు ఎంత స్వేచ్ఛ ఉన్నా నడిపింపుకు, తండ్రి మాటకు లోబడ్డాడు.

ప్రియమైన దైవజనాంగమా! యేసుప్రభువు తన తండ్రికి విధేయుడై తండ్రి నడిపింపుకు లోబడినట్లుగా దేవుని ప్రజలమైన మనం కూడా దేవుని నడిపింపుకు, సేవకుల నడిపింపుకు లోబడాలి. నీ అంతట నీవు ఏమి చేయడానికి వీలులేదు. నీవు ఒక నడిపింపులోనికి రావాలి. నీ కుటుంబం, నీ ఉద్యోగం, నీ పిల్లలు, నీ తోట, వ్యాపారం అంతా ఆశీర్వాదకరంగా ఉండాలి అంటే నీవు నడిపింపుకు పరిపూర్ణముగా అప్పగించుకోవాలి. నడిపింపులో ఉన్న ఆశీర్వాదాలు మరి దేనిలో నీకు కనిపించవు. యేసు ప్రభువు తాను సమస్త అధికారం కలిగిఉన్నా తన తండ్రి నడిపింపుకు



Thank you for trying PDF Suite

పరిపూర్ణముగా అప్పగించుకొని లోబడి ఎలాగైతే ఈ లోకములో జీవించాడో నీవు కూడా ఈ లోకములో జీవించినంత కాలం దేవుని నడిపింపుకు నిన్ను నీవు అప్పగించుకొని జీవించాలి. నీ అంతట నీవు ఇల్లు కట్టుకోవడం, నీ అంతట నీవు పెళ్లి చేసుకోవడం, నీకు ఇష్టము వచ్చినట్లు నడవడం, నీ అంతట నీవు ఏది చేసినా దేవుడు ఇష్టపడడు. నీ జీవితములో గొప్ప దైవికమైన ఆశీర్వాదాన్ని చూడాలంటే, ప్రతి పనిలో విజయపథాకం ఎగరవేయాలంటే నీవు పూర్తిగా దేవునికి అప్పగించుకోవాలి, ప్రభువా నేను ఫలాని కార్యాన్ని చేయబోతున్నాను అది నీ చిత్తమా? కాదా? దానిని నాకు తెలియజేయు అని దేవుని యొద్దనుండి జవాబుపొందిన తర్వాత పనిని ప్రారంభించాలి. ప్రతివిషయంలో స్పష్టంగా దేవునియొద్ద విచారణ చేయాలి. నీవు ఆయనను అడగకుండా, ఆయన ఆలోచన తెలుసుకోకుండా ఆయన నడిపింపుకు నిన్ను నీవు అప్పగించుకోకుండా నీ మనస్సులో పుట్టిన ఆలోచనలు, తలంపులు, ఆశలు కోరికలకు లోబడి లోకం నడిచినట్లుగా మనుష్యులు చెప్పిన మాటలు విని వాటి ప్రకారంగా నీ అంతట నీవు ఎప్పుడైతే పనిచేయడం ప్రారంభిస్తావో అప్పుడు ప్రతి పనిలో అపజయాన్ని ఎదుర్కొంటావు. నీవు వేసే ప్రతి అడుగు ఓటమి పాలవుతుంది.

యేసుప్రభువే నడిపింపుకు లోబడ్డాడు. నీవు నేను నడిపింపుకు లోబడకపోవడానికి మనము ఎంతటి వారము? నీవు కలెక్టర్వైనా? మంత్రివైనా? అమెరికా అధ్యక్షునివైనా? ధనవంతుడవైనా? ధరిద్రుడవైనా, నీ కులంపెద్దవైనా? నీ జాతి పెద్దవైనా? ఏది నీకు ఉన్న నీవు దేవుని నడిపింపుకు లోబడవల్సిందే. ఈరోజు నీవు ఏవిధంగా నీ కార్యాలు చేస్తున్నావు? ఇల్లు కట్టుమని దేవుడు చెప్పాడా? పెళ్లి దేవుడు చేయమన్నాడా? ఒక వాహనం కొనుమని దేవుడు చెప్పాడా? నీవు దేవుని చిత్తం తెలుసుకున్నావా? మహోన్నతుడైన దేవున్ని ఆరాధిస్తున్న నీవు నీ అంతట నీవు ఏది చేయడానికి ప్రభువు అంగీకరించడు. దేవుని నడిపింపు ప్రకారంగా నీవు పని చేయడం ప్రారంభిస్తే ఆ పనిలో జయం వుంటుంది. గనుక దేవుని నడిపింపుకు సంఘం



Thank you for trying PDF Suite

అప్పగించుకోవాలి. మీరు లోబడినప్పుడే మీ కుటుంబం ఆశీర్వాదకరంగా ఉంటుంది. యేసు ప్రభువు అంతటివాడు తన్నుతాను తగ్గించుకొని తండ్రికి లోబడుతున్నాడు. ఈరోజు నిన్ను నీవు తగ్గించుకొని దేవునికి లోబడలేవా? దైవసేవకులకు లోబడలేవా?

ప్రియమైన సహోదరుడా, సహోదరి నీ అంత నీవు ఏమిచేయడానికి ప్రభువు ఒప్పుకోడు. ఇప్పటికే నీ జీవితములో స్వంతగా, నీ ఆలోచనతో పనిచేసి ఎన్నో సమస్యలు కొని తెచ్చుకున్నావు. ఇకనైనా దైవనడిపింపు ప్రకారంగా జీవిస్తే నీవు నీ కుటుంబం ఆశీర్వదింపబడుతుంది. నడిపింపులో క్షేమము ఉంది, నడిపింపులో సమాధానం, సంతోషం, ఆరోగ్యం దాగియున్నాయి.

400 సం॥లు ఐగుప్తు దేశంలో ఇశ్రాయేలు ప్రజలు బానిస బ్రతుకు బ్రతుకున్నారు. ఈ 400 సం॥లు ఒకే ఏడ్పు, అయ్యో! మాకు విడుదల లేదా? ఎంతకాలం ఇలా బానిస బ్రతుకు బ్రతకాలి? ఎంతకాలం వెట్టిచాకిరి చేయాలి? ఆకాశమందున్నవాడా మాకు సహాయం చేయండి అని 400 సం॥లు ఇశ్రాయేలు ప్రజలు ఏడ్చారు. వారి ఏడుపు పరలోకమందున్న దేవుడు విని పరలోకం నుండి భూమిమీదకు దిగివచ్చాడు.

మోషే గొర్రెలు కాచుకుంటూ ఉంటే ఒక పొదలో మండుతున్న అగ్నిగా దేవుడు కనిపించి, మోషే! నా ప్రజలు ఏడ్వడం చూసాను, నా ప్రజల కష్టాలను చూసాను, వారి వెట్టి చాకిరిని నేను చూసాను. ఇక నా ప్రజలు బాధపడడానికి వీలు లేదు. వారిని పాలు తేనెలు ప్రవహించు దేశానికి తీసుకువెళ్ళాలి అని మోషే ద్వారా తన ప్రజలను కానానుకు తీసుకువెళ్తున్నాడు. ఇశ్రాయేలు ప్రజలకు ఈ విషయం మోషే చెప్పాడు. ఐగుప్తులో అద్భుతాలు చేసాడు, దేవుడు ఇచ్చిన చేతి కర్రను చేతపట్టుకొని ఇశ్రాయేలు ప్రజలను తీసుకొని కానాను దేశానికి ప్రయాణమైనారు. తమ ప్రయాణములో ఎఱ్ఱసముద్రము అడ్డువచ్చింది. అయితే దేవుడు ఎఱ్ఱసముద్రాన్ని చీల్చి తన ప్రజలను దాటించాడు. ఫరో సైన్యాన్ని అదే సముద్రంలో ముంచివేసాడు. తన ప్రజల ప్రయాణములో దేవుడు వారి మధ్యలోనికి దిగివచ్చాడు. ఎలా దిగివచ్చాడంటే



Thank you for trying PDF Suite

రాత్రి అగ్ని స్థంభముగా పగలు మేఘ స్థంభముగా దిగివచ్చాడు. పగలు మేఘ స్థంభముగా, రాత్రి అగ్ని స్థంభముగా ఉన్న ఆ మేఘము ముందుకు నడిస్తే ఇశ్రాయేలు ప్రజలు ముందుకు నడుస్తున్నారు. ఒక వేళ మేఘం గనుక ఆగినట్లయితే ప్రజలు అక్కడే ఆగిపోయేవారు.

**" వారు పగలు రాత్రియు ప్రయాణము చేయునట్లుగా యెహోవా త్రోవలో వారిని నడిపించుటకై పగటివేళ మేఘస్తంభములోను, వారికి వెలుగిచ్చుటకు రాత్రివేళ అగ్ని స్తంభములోను ఉండి వారికి ముందుగా నడచుచు వచ్చెను. ఆయన పగటివేళ మేఘస్తంభమును రాత్రివేళ అగ్ని స్తంభమును ప్రజలయెదుటనుండి తొలగింపలేదు. (నిర్గమ 13 : 21 22)."**

ఇశ్రాయేలు ప్రజలు తమ స్వంతగా ప్రయాణం చేయడానికి వీలు లేదు. మేఘం నీడలో నడవకపోతే ఆ అడవిలో ఉన్న క్రూరమైన జంతువులు వారిని చంపుతాయి, తింటాయి. 40 సంవత్సరాలు ప్రజలందరు కూడా ఈ మేఘం ఎటునడుస్తే అటువైపున నడుస్తూ వెళ్ళారు. ఎక్కడ ఆగితే అక్కడ ఆగిపోయారు. మేఘము నడిపింపులో ప్రజలు సాగిపోతున్నారు. ప్రియమైన దైవజనాంగమా! నీ స్వచిత్తం నీవు చేసుకుంటూ, నీకు ఇష్టంవచ్చినట్లు బ్రతుకుతే నీవు ఆశీర్వాదకరంగా జీవించలేవు. నీవు నీ సొంత ఆలోచనలతో జీవించడమునుబట్టి లేనిపోని అనర్థాలను కొనితెచ్చుకోవడమే తప్ప దానివలన నీకు ప్రయోజనమేమి లేదు. దేవుని నడిపింపుకు అప్పగించుకొనుట ద్వారా మునుపెన్నడు జరగని ఆశ్చర్యకార్యాలు దేవుడు నీ కుటుంబములో నీ జీవితములో చేస్తాడు. గనుక నీలో దైవచిత్తం నెరవేరునట్లుగా ప్రభువుకు అప్పగించుకో.

పరిశుద్ధగ్రంథములో ఎస్తేరు ఉంది. తన తల్లిదండ్రులు చిన్న ప్రాయములోనే మరణించారు. తన చిన్న నాన్న ఎస్తేరును తీసుకువెళ్ళి పెంచుతున్నాడు. ఆ సమయములో యూధులు బానిసలుగా రాజైన అహష్వేరోషు పరిపాలనలో జీవిస్తున్నారు. అహష్వేరోషు మహారాజు భార్యయైన వష్తి గర్విష్టురాలై తన రాణి పదవిని



Thank you for trying PDF Suite

పోగొట్టుకుంది. ఇక రాజుకు భార్య అవడానికి దేశంలో ఉన్న అందగత్తెలనందరిని అంతపురానికి తీసుకువచ్చారు. వచ్చిన సౌంధర్యవంతులతో ఈ ఎస్తేరు కూడా ఉంది. మిగతా స్త్రీలందరు రాజునకు భార్యకావలెనన్న ఆశతో వారందరు ఏదిపడితే అది వారి ఇష్టానుసారంగా అలంకరించుకుంటున్నారు. ఏదిపడితే ఆ క్రీములు, సుగంధ ద్రవ్యాలు తమకు నచ్చినట్లుగా, విచ్చలవిడిగా అలంకరించుకుంటున్నారు. కాని ఈ ఎస్తేరు మాత్రం షండుడైన హేగె అలంకరించిన అలంకారము తప్ప మరి దేనిని కూడా తాను ఆశించలేదు. హేగె ఏది అలంకరిస్తే దానిని మాత్రమే ఆమె ధరించింది. సాధారణముగానే ఈ ఎస్తేరు రాజు ఎదుటికి వెళ్ళింది. అంతే ఎస్తేరును చూచిన రాజు ఈమెను భార్యగా రాణీగా స్వీకరించాడు. హెగె పరిశుద్ధాత్మకు సాదృష్యంగా వుంది. ఎప్పగించుకున్న ఎస్తేరును అనగా పరిశుద్ధాత్మ నడిపింపుకు లోబడిన ఎస్తేరును రాజు తన భార్యగా ఉండడానికి కోరుకున్నాడు.

దేవుడు నిన్ను ఎంత ఉన్నత స్థితికి ఎదిగించినా, నీ ఉద్యోగం గొప్పదే అయినా, నీ కులం, జాతి, రాబడి గొప్పవే అయినా, ఈలోకములో ఏ ఉన్నత స్థితిలో బ్రతుకుతున్న ఎస్తేరు లోబడినట్లుగా, తగ్గించుకున్నట్లుగా దేవుని నడిపింపుకు, ఆలోచనకు అప్పగించుకోవాలని దేవునివాక్యం మనకు సెలవిస్తుంది.

యవన ప్రాయంలో పెళ్ళిఅయ్యింది. భర్త చనిపోయాడు విధవరాలైంది. దిక్కులేని పక్షిగా మిగిలిపోయింది. ఒకరోజు తన అత్త పిలిచి- అమ్మా, నా కుమారుడు చనిపోయాడు, నీవు ఇంటికివెళ్ళి మరో పెళ్ళి చేసుకొనుమని చెప్పింది. కాని కోడలైన రూతు నీ దేవుడే నాదేవుడు, నీజనమే నాజనము, నీవు ఎక్కడ చస్తే నేను అక్కడేచస్తాను చావే మనలను ఎడబాపునుగాకా! నన్ను మాత్రం నీవు ఇంటికి వెళ్ళుమని చెప్పకూడదు అని జవాబిచ్చింది. అత్తయైన నయోమితో రూతు బయలుదేరింది. చివరకు వారు తమఇంటికి చేరుకున్నారు. ఇల్లంతా బూజుపట్టి చెత్తాచెదారంతో ఇల్లంతా పాడై ఉంది. యవనస్తురాలైన రూతు ఇంటిని శుభ్రపరచింది.



Thank you for trying PDF Suite

ఊరినుండి తీసుకువచ్చిన ఆహారమంతా అయిపోయింది, మనము తినడానికి భోజనముకావాలి. కాబట్టి అత్త సెలవు తీసుకొని పరిగె ఏరడానికి రూతు వెళ్ళింది. అత్త నడిపింపుకు లోబడింది అత్తచెప్పింది చేసింది. అత్త ఏది చెప్పితే అదిచేయాలని యవనస్తురాలు రూతు అప్పగించుకుంది. అత్త సెలవులేకుండా రూతు ఏమిచేయలేదు అలాగే నీవు కూడా దేవుని సెలవు, దేవుని సేవకుల సెలవు లేకుండా ఏపని చేయకూడదు. పూర్తిగా దైవజనుల నడిపింపుకు అప్పగించుకుంటే నీవు నీ కుటుంబం అద్భుతంగా ఆశీర్వదింపబడుతుంది.

**మోయాబీయురాలైన రూతు- నీ సెలవైనయెడల నేను పొలములోనికిపోయి, యెవని కటాక్షము పొందగలనో వాని వెనుక పరిగె నేరుకొందునని నయోమితో చెప్పగా ఆమె- నాకుమారి పొమ్మనెను. కాబట్టి ఆమె వెళ్లి పొలములోనికి వచ్చి చేనుకోయువారి వెనుక పొలములో ఏరుకొనెను. ఆ పొలములో ఆమె పోయిన భాగము ఎలీమెలెకు వంశపువాడైన బోయజుది. రూతు 2:2**

రూతు నేను ఎవని కటాక్షము, దయను, కరుణ నామీద పడుతుందో వారిపొలములోనికి వెళ్లి పనిచేస్తానని అత్తగారి దగ్గర సెలవుతీసుకుని వెళ్ళింది. వెళ్ళి బోయాజుపొలములో పరిగెను ఏరుతుంది. పరిగే ఏరుతున్న సమయంలో బోయాజువచ్చాడు. ఆమెను గురించిన విషయాలన్ని తనపనివారి దగ్గర తెలుసుకున్నాడు.

**అప్పుడు బోయాజు రూతుతో- నా కుమారి, నామాట వినుము. వేరొక పొలములో ఏరుకొనుటకు పోవద్దు, ఇచ్చట నా పనికత్తెలయొద్ద నిలకడగా ఉండుము. వారు కోయుచేను కనిపెట్టి వారిని వెంబడించుము, నిన్ను ముట్టకూడదని యవనస్థులకు ఆజ్ఞాపించియున్నాను. నీకు దాహమగునప్పుడు కుండల యొద్దకుపోయి పనివారు చేదిన నీళ్ళు త్రాగుమని చెప్పెను. రూతు 2:8**

బోయాజు రూతుతో అంటున్నాడు నా కుమారి నా పొలములోనే పరిగె



Thank you for trying PDF Suite

ఏరుకొను, నా పొలములోనే ఉండి, దాహంవేసినప్పుడు నీళ్ళు త్రాగు అని చెప్పాడు. రూతు అయ్యా మీకు పరిచయమైందే ఇప్పుడు. ఇంతదయగా మాట్లాడుతున్నారు, బోయాజు రూతుచరిత్ర ఆమే రాకమునుపే విన్నాడు. నీవు నీ భర్త చనిపోయిన తర్వాత నీ దేశాన్ని వదిలిపెట్టి అత్త నయోమితో వచ్చి ఇల్లు శుభ్రంచేసి, పరిశుద్ధంగా ఉండి యవనస్తులవెంట తిరుగకుండా నీ అత్త దగ్గర నీవు ఇంటిలో ఉండడము పరిచర్య చేయడము నేను విన్నాను. అందుకే నీ మీద నాకు కటాక్షము కలిగింది. ఊరివారు చెప్తుండగా రూతుగురించి మంచి సాక్ష్యము బోయాజు విన్నాడు. ఊరివారందరు కూడా రూతుగురించి మంచి సాక్ష్యమిస్తున్నారు. ఈ వార్త బోయాజు దగ్గరకు వెళ్లింది. గనుకనే బోయాజు రూతును వివాహము చేసుకున్నాడు. అత్తనడిపింపులో రూతు నడిచింది గనుక బోయాజుకు భార్యగా మారింది.

గనుక దైవజనాంగమా! ఇశ్రాయేలు ప్రజలు మేఘము నడిపింపుకు అప్పగించుకున్నారు. ఎస్తేరు హెగె నడిపింపుకు అప్పగించుకుంది. రూతు అత్త నయోమి నడిపింపుకు లోబడింది గనుక వారి జీవితాలు ఆశీర్వదింపబడ్డాయి. అలాగే మనముకూడ యేసయ్య ఏలా తండ్రి నడిపింపుకు అప్పగించుకున్నాడో మనందరము కూడా దేవుని నడిపింపుకు, అప్పగించుకుందుము గాకా, నడిపింపుకు లోబడుదుము గాక! నడిపింపులోనే దీవించబడుదుము గాక!!...

## గమనిక :

* ఈపత్రిక మీకు ఆశీర్వాదకరముగా ఉన్నట్లయితే ఇతరులకు పరిచయం చేయండి.
* మీ అడ్రస్‌ను ఈ మొబైల్ నంబర్‌కు **9390011485 - S.M.S** చేసినచో మీకు పత్రిక పంపించబడును.
* లేదా మీ ఈమేయిల్ ఐడి (E Mail ID) పంపినచో మీకు మేయిల్ చేయబడును.

**ఈ పరిచర్య నిమిత్తం కానుకలను, చెక్కులను, డిడిలను**
**ఈ క్రింది అడ్రస్సుకు పంపగలరు**

**M.Jayaraju SBI-Bank Branch: Nirmal**
**A/c No: 31665876753 IFSC Code: SBIN0006405**



Thank you for trying PDF Suite

## నిస్సీ బైబిల్ సెమినార్ (2వ బ్యాచ్) - 2017,
## ఆశీర్వాదకరముగా జరిగించిన దేవునికి స్తోత్రము



దేవుని నామానికి మహిమకలుగును గాకా! జూలై నెలలో 30 రోజులు జరిగిన ***"నిస్సీ బైబిల్ సెమినార్ - 2017"*** ఆశీర్వాదకరంగా దేవుడు జరిగించినాడు. ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల నుండి స్టూడెంట్స్‌ను దేవుడు నడిపించినాడు. మరియు దైవజనులు అనేకులు వచ్చి సేవా విషయాలు బోధించడం జరిగింది. ఈ సెమినార్‌లో బోధించబడిన అంశాలు- ప్రత్యక్షపు గుడారము, త్రిత్వము, ఆశ్రయపురములు, బలులు, యాజకుని వస్త్రాలు, క్రొత్తనిబంధన సంఘం కట్టే విధానం, యుగములు, ప్రవక్తలు- ప్రవచనములు, సేవకునిపిలుపు, సేవకుని ప్రతిష్ఠ, పరిశుద్ధాత్మయొక్క ప్రాముఖ్యత, మెల్కీసెదెక్ క్రమము ఇంకా అనేక విషయములు బోధించబడినవి. చాలామంది సేవచేయుటకు తీర్మానము చేసుకొనియున్నారు. అందునుబట్టి దేవునికి మహిమకలుగును గాకా!

ప్రతి సం॥ జూలై నెలలో 30 రోజుల బైబిల్ సెమినార్ నిస్సీ మినిస్ట్రీస్, నిర్మల్ నందు జరుగును. సేవా ఆసక్తి గలవారు పరిచర్యలో సహకరించాలనుకునేవారు, ఉపదేశ క్రమమును నేర్చుకోవలనేవారు ప్రతి సంవత్సరము జరిగే ఈ సెమినార్‌లో పాల్గొనవచ్చును.



Thank you for trying PDF Suite

# నిస్సీ

## పాటల సి.డి.లు

1. నా దాగుచోటు నీవే
2. మహోఘనుడా
3. ఇంపైన సువాసన
4. కృతజ్ఞతార్పణలు
5. నా గమ్యము నూతన యెరుషలేము
6. ఇశ్రాయేలు దేవా
7. స్తోత్రార్పణ NEW

## విసిడిలు మరియు డివిడిలు

1. నేను మీకు క్షేమము కలుగజేసెదను
2. మలిన వస్త్రాలు
3. నాకు దీవెన దయచేయుము
4. నీ సూర్యుడికను అస్తమింపడు
5. ధైర్యము తెచ్చుకొనుము
6. నిరీక్షణ
7. నిన్ను నడిపించును
8. సౌందర్యము
9. ఐక్యత
10. ఆలోచన
11. సిలువను మోయుట
12. జయించిన వారికి ఆశీర్వాదము
13. దేవుని ఆత్మను నెమ్మది పరచుట
14. పైకి లేపు వాడు
15. షిత్తీము లోయ 1
16. షిత్తీము లోయ 2
17. యాకోబులో వంకరతనము లేదు
18. యాకోబు
19. బలవంతులుగా మార్చే దేవుడు
20. మీరు దేవుని వ్యవసాయమునైయున్నారు

## మా పుస్తక ప్రచురణలు

1. క్రైస్తవ కుటుంబం
2. నిస్సీ వర్తమానాలు
3. బ్రతుకు బ్రతుకుగా మారుట

## ప్రసంగముల ఆడియో సి.డి.లు

1. పాపములో మరణించుట
2 .పరిశుద్ధత గుర్చి దర్శనము
3 .రమ్యమైన గుడారము
4 .దహించు అగ్ని
5 .ఆమె దీపము ఆరిపోదు
6. బలవంతుని చేతిలో
7. నా క్షేమానికి ఆధారం
8. నీవేమి ధరించితివి
9. పక్షి రాజు
10. అగ్ని జ్వాలలు
11. దీన మనస్సు తో చేసిన ప్రార్థన
12. దైవ నడిపింపు
13. అంజూరపు చెట్టు
14. పరలోకపు అగ్ని , పాతాళపు అగ్ని
15. కలత చెందనివాడు
16. ఉధ్యానవనము
17. సిద్ధపాటు
18. క్షయభీజము అక్షయ భీజము
19. ఎండిన ఎడారిలో లేతమొక్క
20. గోపురము
21. జయము మనదే
22. లెబనోను సౌంధర్యం
23. దైవజనుని మాట వినుట

పాటల సి.డి ఒక్కటి 50రూ॥. ప్రసంగములు ఒక్కటి 30రూ॥ విసిడి, డివిడి ఒక్కటి 50రూ॥లు కావలసినవారు పోస్టు ద్వారా మనియార్డరు పంపి వీటిని పొందగలరు. పోస్టల్‌చార్జీలు అదనం.
మా అడ్రస్ ...

**Nissi Ministries, H.No. 1-3-132/A6**
**ShastriNagar, Nirmal-dist. 504106**
**Phone:08734-240147, 9390011485**

**Regd. of Newspaper of India**
**TELTEL/2015/60909**

**Regd. No. ADB/012/2012-14**
**License to post on concessional rates**

Printed matter

To,

# నిస్సీ మినిస్ట్రీస్

**శాస్త్రీనగర్, నిర్మల్ 504106**

**ఫోన్ : 08734-240147, 9390011485**

Website: www.nissiministries.co.in

Email ID: nissi.jayadwajamu@gmail.com

**<u>Published By</u>: M. Priyadarshini W/o M. jayaraj, H.No. 1-3-132/A6**
**Shastrinagar, Nirmal Dist. Pin: 504 106**

**<u>Edited Printed & Owned by:</u> Pastor. M. Jayaraj, H.No. 1-3-132/A6**
**Shastrinagar, Nirmal Dist. Pin: 504 106**



Thank
ite